# విద్యలో నాణ్యతను పెంపొందించేందుకు ప్రభుత్వం ఏర్పాటు చేసిన విద్యా కమిషన్ తన పని తాను చేస్తుందని,

**విద్యా వ్యవస్థలో సమగ్ర విధానాన్ని అభివృద్ధి చేసేందుకు తెలంగాణ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర విద్యా కమిషన్ ను ఏర్పాటు**

**తెలంగాణ రాష్ట్ర విద్యా కమిషన్ చైర్మన్ ఆకునూరు మురళి**

**నాణ్యమైన విద్యతో పాటు, భోజనాన్ని అందించేందుకు రాష్ట్ర స్థాయి నుండి బహుళ క్రమశిక్షణ బృందాల ఏర్పాటు**

**జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి**






నల్లగొండ నవంబర్ 26(వుదయం ప్రతినిధి): ప్రాథమిక విద్య మొదలుకొని ఉన్నత విద్య వరకు విద్యాసంస్థల్లో మౌలిక సదుపాయాల కల్పన, బడ్జెట్ కేటాయింపు, మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా సిలబస్ మార్పు, శిక్షణ, నైపుణ్యాలతో కూడిన విద్య ఇచ్చినప్పుడే రాష్ట్రంలో విద్యా వ్యవస్థ పటిష్టమవుతుందని పలువురు అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. మంగళవారం నల్గొండ జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో తెలంగాణ రాష్ట్ర విద్యా కమిషన్ విద్యపై నిర్వహించిన ప్రజాభిప్రాయానికి పలువురు విద్యావేత్తలు, మేధావులు, అధ్యాపక, ఉపాధ్యాయులు, సంఘాల ప్రతినిధులు, ప్రాథమిక విద్య నుండి మొదలుకొని యూనివర్సిటీ విద్య వరకు ప్రొఫెసర్లు, తల్లిదండ్రులు, విద్యార్థులు హాజరై ఆయా స్థాయిలలో విద్యను పటిష్టం చేసేందుకు వారి అభిప్రాయాలను తెలియజేశారు. తెలంగాణ రాష్ట్ర విద్యా కమిషన్ చైర్మన్ ఆకునూరు మురళి అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమంలో ముందుగా చైర్మన్ ఏ. మురళి మాట్లాడుతూ విద్యా వ్యవస్థలో సమగ్ర విధానాన్ని అభివృద్ధి చేసేందుకు తెలంగాణ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర విద్యా కమిషన్ నుఏర్పాటు చేసిందని తెలిపారు. ఇందులో భాగంగా అన్ని జిల్లాలలో, వివిధ స్థాయిలలో అందరి అభిప్రాయాలను తీసుకుంటున్నామని, కళాశాలలు, పాఠశాలలు సందర్శించి యూనివర్సిటీ, మేధావులు, విద్యావేత్తలతో అభిప్రాయాలను తీసుకుంటున్నట్లు చెప్పారు. సమగ్ర విద్యా విధానాన్ని రూపొందించడంలో ప్రజల అభిప్రాయాలను ప్రభుత్వానికి నివేదిస్తామన్నారు. గత 10 సంవత్సరాలలో తెలంగాణలో ప్రభుత్వ విద్య బాగా ఇబ్బందుల్లో ఉందని, విద్యారంగంలో చాలా సమస్యలు ఉన్నాయని, ప్రత్యేకించి ప్రభుత్వ సంస్థల్లో విద్యార్థుల నమోదు బాగా పడిపోయిందని తెలిపారు. రాష్ట్రంలో పటిష్ట విద్యా వ్యవస్థ ఏర్పాటు కోసం రాష్ట్ర ప్రభుత్వం విద్యా కమిషన్ కు అప్పజెప్పిన పనిపై తాము సీరియస్ గా దృష్టి కేంద్రీకరించి పిల్లలు, తల్లిదండ్రులు, ఫ్యాకల్టీ అందరితో సంప్రదించి సలహాలు, సూచనలు తీసుకుంటున్నామని, ఇప్పటివరకు 2 జిల్లాల్లో ప్రజాభిప్రాయ సేకరణ నిర్వహించామని, నల్గొండ జిల్లా మూడవదని సమస్యలు అన్నింటిని ప్రభుత్వానికి నివేదిస్తామని, ఏం చేస్తే విద్యార్థులకు, తల్లిదండ్రులు, ప్రజలకు మేలు జరుగుతుందో అలాంటిది ప్రభుత్వానికి నివేదిస్తామని ఆయన తెలిపారు. ప్రజాభిప్రాయ సేకరణకు హాజరైన జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి సాగతోపన్యాసం చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల కాలంలో విద్యాశాఖంలో పేను మార్పులు తీసుకొచ్చిందని, ఇందులో భాగంగా విద్యార్థుల మేస్ చార్జీలను 40% పెంచిందని తెలిపారు. నాణ్యమైన విద్యతో పాటు, భోజనాన్ని అందించేందుకు రాష్ట్ర స్థాయి నుండి బహుళ క్రమశిక్షణ బృందాల ఏర్పాటు చేయడం జరిగిందని, ఇందులో భాగంగా నల్గొండ జిల్లాలో సైతం వివిధ శాఖల అధికారులతో బృందాలను ఏర్పాటు చేశామని, వారు ఎప్పటికప్పుడు పాఠశాలలు, వసతి గృహాలు, రెసిడెన్షియల్ పాఠశాలల్లో తనిఖీలు నిర్వహించి నాణ్యమైన భోజనం, గుణాత్మక విద్య కై చర్యలు తీసుకుంటున్నామని, జిల్లాలో ఇప్పటివరకు నాణ్యమైన మధ్యాహ్న భోజనం, గుణాత్మక విద్యను అందించడంలో సత్ఫలితాలను ఇస్తున్నందుకు సంతోషంగా ఉందని తెలిపారు. విద్యా కమిషన్ సభ్యులు ప్రొఫెసర్ విశ్వేశ్వర్ మాట్లాడుతూ విద్యలో నాణ్యతను పెంపొందించేందుకు ప్రభుత్వం ఏర్పాటు చేసిన విద్యా కమిషన్ తన పని తాను చేస్తుందని, అభిప్రాయాలను, సూచనలను సేకరించి ప్రభుత్వానికి సమర్పిస్తామని, అభివృద్ధికి విద్య ఒక్కటే మార్గం అని, అదే సాధనమని, విద్య కమిషన్ తరపున నాణ్యమైన విద్యను భవిష్యత్ తరాల విద్యార్థులకు అందించేందుకు తమ వంతు ప్రయత్నం చేస్తామన్నారు. మరో సభ్యులు డాక్టర్ వెంకటేష్ మాట్లాడుతూ విద్యా వ్యవస్థను పునర్ నిర్మించేందుకు విద్యా కమిషన్ తరపున కృషి చేస్తామని, విద్యార్థి కేంద్ర బిందువుగా తాము అభిప్రాయాలను అన్నింటిని సేకరిస్తున్నట్లు తెలిపారు. మరో సభ్యురాలు జ్యోత్స్నా రెడ్డి మాట్లాడుతూ విద్యా కమిషన్ నిర్వహిస్తున్న ప్రజాభిప్రాయ సేకరణలో వివిధ జిల్లాల నుండి ఆయా వర్గాల నుండి వచ్చిన అభిప్రాయాలను అన్నింటిని సేకరించి ఏ అంశాలలో అభివృద్ధి చేస్తే విద్య వ్యవస్థ పటిష్టమవుతుందో అందుకు తమ సూచనలు ఉంటాయని తెలిపారు. విద్యావిధానంలో ప్రాథమిక స్థాయి నుండి ఉన్నత స్థాయి వరకు విద్య పటిష్టత కొరకు ప్రజాభిప్రాయ సేకరణకు నిర్వహించిన ఈ సమావేశంలో ముందుగా మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ ఓఎస్ డి ప్రొఫెసర్ అంజిరెడ్డి మాట్లాడుతూ విశ్వవిద్యాలయాల స్థాయిలో అఫ్లియేటెడ్ కాలేజీలు నడపడానికి సపోర్టెడ్ స్టాఫ్ ను ఇవ్వాలని, అలాగే మౌలిక వసతులు పెంచాలని అన్నారు. ప్రతీక్ ఫౌండేషన్ చైర్మన్ గోనారెడ్డి మాట్లాడుతూ ఇంటర్మీడియట్ స్థాయిలో కళాశాలలకు యుజిసి నుండి నిరంతరం గ్రాంట్స్ వచ్చే విధంగా చూడాలని, నాక్ మతి లేకుండా కొన్ని కళాశాలలకు నిధులు విడుదల చేస్తున్నారని, ఆ తేడాలు లేకుండా చూడాలనుకోరారు. ఎన్జీ కళాశాల ప్రిన్సిపల్ ఉపేందర్ మాట్లాడుతూ యు జి సి నుండి రెగ్యులర్ ఫండ్స్ విడుదల చేయాలని, కళాశాలలకు రెగ్యులర్ ప్రిన్సిపాల్స్ ఉండేలా చూడాలని అన్నారు. ఎన్జీ కళాశాల విద్యార్థి తండ్రి కనకయ్య మాట్లాడుతూ కళాశాలల్లో గెస్ట్ ఫ్యాకల్టీలకు సరైన జీతాలు ఇవ్వాలని, సరైన ఫ్యాకల్టీ తో పాటు, ల్యాబ్ లు, కంప్యూటర్లు ఏర్పాటు చేయాలని, ప్రతి సంవత్సరం ప్లేస్మెంట్స్ ఇవ్వాలని సూచించారు. డాక్టర్ మహేశ్వర్ మాట్లాడుతూ ప్రభుత్వ అధ్యాపకులతో పాటు, గెస్ట్ టీచర్స్ కు ఎప్పటికప్పుడు శిక్షణ ఇవ్వాలని, దానివల్ల విద్యలో నాణ్యత పెరుగుతుందని, కళాశాలల్లో మౌలిక సదుపాయాలు పెంచాలని, యూనివర్సిటీ స్థాయిలో పరిశోధన పనులపై దృష్టి సారించాలని, మల్టీ డిస్పినరీ కోర్సులు ఏర్పాటు చేయాలని సూచించారు. ఇంటర్మీడియట్ విద్య పై జరిగిన అభిప్రాయం లో భాగంగా జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి దస్రు నాయక్ మాట్లాడుతూ ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో విద్యార్థుల సంఖ్య పడిపోకుండా ఉండేందుకు అవసరమైన సౌకర్యాలను కల్పించాలని, జూనియర్ కళాశాల విద్యార్థులకు అల్పాహారం, మధ్యాహ్న భోజన పథకం అమలు చేయాలని, 11,12 వ తరగతిలు ఉన్నత విద్యలో కాకుండా సేపేరేట్ గా నిర్వహించాలని సూచించారు. నార్కెట్ పల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ మహమ్మద్ ఇస్మాయిల్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరము అధ్యాపకులకు పదోన్నతులు కల్పించాలని, కళాశాలలో అవసరమైన సౌకర్యాలు కల్పించాలని, క్రమం తప్పకుండా ఇంటర్ స్థాయిలోనే మూల్యాంకనం నిర్వహించాలని సూచించారు. గవర్నమెంట్ జూనియర్ కళాశాల జూనియర్ లెక్చరర్ వేణుగోపాల్ మాట్లాడుతూ ఇంటర్మీడియట్ స్థాయిలోనే మూల్యాంకనం అనేది ఉండాలని అప్పుడే ఇంటర్ విద్యా వ్యవస్థ పటిష్టమవుతుందని అన్నారు. నాగార్జునసాగర్ జూనియర్ కళాశాల లెక్చరర్ రాజేశ్వర్ మాట్లాడుతూ ఇంటర్లో సంస్కరణలు చాలా అవసరం. కోర్స్ మొత్తాన్ని పునర్నిర్మించాలి. ఎంపీసీ, బైపీసీ లాంటివి తీసివేసి ఎంబైపీసీని పెట్టాలి. అదేవిధంగా ఆర్ట్స్ మ్యాథ్స్, కంప్యూటర్ సబ్జక్ట్స్ పెట్టాలని, అసైన్మెంట్స్ ఉండాలని, ఇంటర్మీడియట్ లో సెమిస్టర్ విధానాన్ని తీసుకురావాలని సూచించారు. గృహిణి ఉజ్వల మాట్లాడుతూ గేస్ట్ లెక్చరర్స్ తో పాటు, కాలేజీలో పని చేసే అధ్యాపకులకు సకాలంలో జీతాలు ఇవ్వాలని సూచించారు. ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల నుండి శాంతి మాట్లాడుతూ తాము చదువుకునేందుకు ఉన్నత విద్యా స్థాయిలో ప్రత్యేకించి ఉన్నత పాఠశాలలో ల్యాబులు ,కంప్యూటర్లు, లైబ్రరీ, ప్రయోగశాలలు తప్పనిసరిగా ఏర్పాటు చేయాలన్నారు. ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల విద్యార్థి ప్రసన్నకుమార్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో కంప్యూటర్ నాలెడ్జి తప్పనిసరి ఏర్పాటు చేయాలని అన్నారు. మరో విద్యార్థి అవినాష్ మాట్లాడుతూ సిలబస్ ను మార్చాలని ,మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా అప్డేట్ ఇన్ఫర్మేషన్ తో సిలబస్ ఉండాలని, ప్రత్యేకించి పాఠశాలల సమయాన్ని తగ్గించాలని, ప్రాక్టికల్స్ పెట్టాలని సూచించారు. అదేవిధంగా బేసిక్ స్కిల్స్ నేర్పించాలని, రీడింగ్, రైటింగ్ వంటివి తప్పనిసరి అని అన్నారు. నస్రత్ అఫియా మాట్లాడుతూ ప్రభుత్వ సెక్టార్లో విద్య నాణ్యతను పెంచాలని, కంప్యూటర్ నాలెడ్జ్ పెంచాలని, వోకేషనల్, స్కిల్ కోర్సులు పాఠశాల స్థాయి నుండి ప్రవేశపెట్టాలని, లైబ్రరీలు ఏర్పాటు చేయాలని సూచించారు. ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థి నశ్రీన్ మాట్లాడుతూ ఇంగ్లీష్ స్పీకింగ్ స్కిల్స్ విద్య ఉండాలని, లైబ్రరీలు ,పుస్తకాలు ఏర్పాటు చేయాలని, విద్యార్థులకు విద్యతో పాటు ,శారీరక కార్యక్రమాలు, క్రీడలను నిర్వహించుకునేలా అవకాశం కల్పించాలని, ప్రయోగాత్మక విద్య అతి ముఖ్యమని అన్నారు. బీఈడీ విద్యార్థిని జయ మాట్లాడుతూ లైబ్రరీలు, సౌకర్యాలు కల్పించాలన్నారు. బొట్టుగూడ పదవ తరగతి విద్యార్థి మారుతి కుమార్ మాట్లాడుతూ విద్యార్థులకు కెరీర్ గైడెన్స్ తో పాటు, స్పెషల్ క్లాస్ లు నిర్వహించాలని, ఉన్నత పాఠశాల స్థాయిలోనే వీటిని నిర్వహించాలని సూచించారు. డైట్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ పాపయ్య మాట్లాడుతూ ఉపాధ్యాయ విద్యను అప్డేట్ చేయాలని సూచించారు.

ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకటేష్ మాట్లాడుతూ ప్రీ ప్రైమరీ ని ప్రభుత్వ ఆధ్వర్యంలో నిర్వహించాలని ,విద్యార్థులకు అల్పాహారం ఇవ్వాలని, రవాణా సౌకర్యాలు కల్పించాలని చెప్పారు. ఎంపీపీ ఎస్ పాఠశాల హెడ్మాస్టర్ లచ్చిరాం నాయక్ మాట్లాడుతూ ప్రైమరీవిద్యను బలోపేతం చేయాలని సూచించారు. డివిఎస్ ఫణికుమార్ మాట్లాడుతూ హై స్కూల్ స్థాయి వరకు మౌలిక సదుపాయాలు పెంచడం ,విద్యలో సిసి విధానాన్ని తీసివేయడం, సిలబస్ ను సమీక్షించడం చేయాలన్నారు. డైట్ కళాశాల నుండి నరసింహ మాట్లాడుతూ ప్రతి డైట్ కళాశాలలో డిపిఈఎస్ కోర్సులను ప్రవేశపెట్టాలన్నారు. రాష్ట్ర మోడల్ స్కూల్స్ అధ్యక్షులు జగదీష్, తదితరులు మాట్లాడారు.

అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, డిఆర్ఓ అమరేందర్, జిల్లా విద్యాశాఖ అధికారి బిక్షపతి తదితరులు ఉన్నారు.

# విక్రయించిన 48 గంటల్లో రైతు ఖాతాలో నగదు

- ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం
- వెంటిలేటర్ పై ఉన్న రాష్ట్రానికి ఊపిరి పోస్తున్నాం
- కాంగ్రెస్ మాటిస్తే తప్పదు
- కెసిఆర్ చేసిన అప్పులకు వడ్డీలు
- 8 లక్షల కోట్ల అప్పుల్లోకి తెలంగాణ!
- దాదాపు 200 కోట్లు నియోజకవర్గానికి మంజూరు
- ఐటిఐ కాలేజ్,ఇంటిగ్రేటెడ్ పాఠశాలలు
- గత ప్రభుత్వం స్కాంల పాలన
- పొదుపే మంత్రంగా సీఎం రేవంత్ రెడ్డి పాలన
- మహిళాభివృద్ధి దేశానికి తెలంగాణ ఆదర్శం

**ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే రామచంద్రనాయక్**



మహబూబాబాద్ జిల్లా డోర్నకల్/ (వుదయం ప్రతినిధి)ధాన్యం విక్రయించిన 48 గంటల్లో రైతుల ఖాతాలో డబ్బులు జమ చేయడం జరుగుతుందని ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే రామచంద్రనాయక్ తెలియజేశారు. మంగళవారం మండల పరిధి మన్నెగూడెం,సంకిస, తోడేళ్లగూడెం,వెన్నారం,తాసిల్దార్ బంజర గ్రామాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సన్నాలకు 500 బోనస్ అందిస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణే అన్నారు. రైతులకు టార్పిన్ పట్టాలు,గోనెసంచులు అందుబాటులో ఉంచాలి. కాటాలు వేసి తరలించాలి. గత ప్రభుత్వం అసమర్థ పాలన,అభివృద్ధి నిరోధక నిర్ణయాలు,ప్రజా సంపద దోపిడీ,పన్నుల బాదుడు,స్కాముల కోసమే స్కీములు పెట్టి చరిత్రలో లేని విధంగా రాష్ట్రాన్ని దోచేశారని ఆరోపించారు. మిగులు బడ్జెట్ తో ఏర్పడిన రాష్ట్రాన్ని 8 లక్షల కోట్ల అప్పుల కుప్పగా మార్చారు. గత ప్రభుత్వం చేసిన అప్పులకు వడ్డీలు కడుతూ సంక్షేమ పథకాలకు నిధులు కేటాయిస్తున్నట్లు తెలిపారు. రాత్రికి రాత్రే అద్భుతాలు జరుగుతాయని అనుకోవడం లేదు. ఒక్కో ఇటుకా పేర్చుతూ ముందుకెళ్తున్నాం. వెంటిలేటర్ పై ఉన్న రాష్ట్రానికి ఊపిరి పోస్తున్నామన్నారు. నిధుల పొదుపే మంత్రంగా సీఎం రేవంత్ రెడ్డి ప్రజల అభివృద్ధికి కృషి చేస్తున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన 24 గంటల్లో ఆడబిడ్డలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించాం. ఆర్గ్యారంటీలు నెరవేరుస్తున్నాం. ప్రభుత్వ ఉద్యోగుల బదిలీలు,డిఏలు పెంచాం. రైతులకు 18 వేల కోట్ల రుణమాఫీ జరిగింది. బిఆర్ఎస్ పాలనలో భూస్వాములకు రైతు బంధు ఇచ్చారు. డబల్ బెడ్ రూమ్ పేరుతో గారడి మాటలు చెప్పారు. సీఎం రేవంత్ రెడ్డి పది ఎకరాల లోపు రైతన్నలకు రైతు భరోసా ఇవ్వనున్నట్లు తెలిపారు. ఇందిరమ్మ ఇల్లు కూడా పేదలను గుర్తించి ఇవ్వడం జరుగుతుంది. ప్రజా పాలనలో ప్రజల పై భారం పడకుండా చర్యలు తీసుకుంటున్నారు. పది నెలల్లో నియోజకవర్గానికి దాదాపు 200 కోట్లతో అభివృద్ధి పనులు జరుపుకుంటున్నాం. మరో 100 కోట్ల అభివృద్ధి పనులకు కృషి చేస్తున్నాను. డోర్నకల్ నియోజకవర్గానికి ఇంటిగ్రేటెడ్ పాఠశాలలు ఏర్పాటుకు రాష్ట్ర ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. డోర్నకల్ లో ఐటిఐ కాలేజ్ ఏర్పాటుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. తొలుత తోడేళ్లగూడెం గ్రామపంచాయతీ భవనం,వెన్నారం సిసి రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. కాంగ్రెస్ నాయకుడు మనోజ్ జైన్ ను పరామర్శించారు.

ఇటీవల మరణించిన రెడ్డి బోయిన అంజయ్య కుటుంబాన్ని పరామర్శించారు. అనంతరం ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ ప్రారంభించారు. ఇందిరమ్మ స్ఫూర్తితో ప్రతి మహిళ స్వావలంబన సాధించాలన్న సంకల్పంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇందిరమ్మ మహిళ శక్తి క్యాంటీన్ ప్రారంభించారు. ఇందిరమ్మ ప్రతి మహిళకు ఆదర్శం. ఇందిరమ్మ రాజ్యంలో ఏర్పడిన ప్రజా ప్రభుత్వం వడ్డీ లేని రుణాలు ఇచ్చి మహిళలను వ్యాపారవేత్తలుగా తీర్చిదిద్దుతుంది. ఈ ఏడాది మహిళలకు వడ్డీ లేని రుణాలు 25 వేల కోట్ల రూపాయలు పంపిణీ చేయాలనే లక్ష్యంతో ప్రజా ప్రభుత్వం ముందుకు వెళ్తుంది. వచ్చే ఐదు సంవత్సరాల్లో మహిళలకు లక్ష కోట్ల వడ్డీ లేని రుణాలు ప్రభుత్వం ఇస్తుందన్నారు. ఆయన వెంట జిల్లా తాసిల్దార్ కృష్ణవేణి,ఐకెపి శంకర్,జిల్లా

ఉపాధ్యక్షుడు బత్తుల శ్రీనివాస్ యాదవ్,పుర చైర్మన్ వీరన్న,వైస్ చైర్మన్ కోటిలింగం,ఇంచార్జ్ కాలం రవీందర్ రెడ్డి, మండలాధ్యక్షుడు జగదీష్,మండల కాంగ్రెస్ నాయకులు తాళ్లూరి రామయ్య, గంగాధర్,హనుమ,పట్టణ ఉపాధ్యక్షుడు హరికృష్ణ,మాదా శ్రీనివాస్, సొసైటీ వైస్ చైర్మన్ శెట్టి వెంకన్న మాజీ జెడ్పిటిసి సత్తిరెడ్డి, మాజీ ఎంపీపీ శ్రీనివాస్, మాజీ ఎంపీటీసీ శీను, సీఈవో సతీష్,రెడ్డబోయిన శంకర్, రాము,రంజాన్, సాధనాల వెంకటేశ్వర్లు,ఫరీద్,మున్నా, తోడేళ్ళగూడెం నాయకులు యల్లమద్ది వెంకయ్య, కృష్ణ, వెంకట్,ఐకెపి వీరలక్ష్మి,ఇన్చార్జి హరీష్,పవన్, ఆంగోత్ సురేష్ ఆంగోత్ వెంకన్న, ఏపిఎం శంకర్ సిసి స్వర్ణలత, మత్స్య శాఖ డైరెక్టర్ వీరేందర్, నాయక్,డ్వాక్రా మహిళలు తదితరులున్నారు.

# కేసుల విచారణలో జాప్యం వహిస్తే సహించేది లేదు.నిర్లక్ష్యంగా వ్యవహరించిన అధికారులపై క్రమశిక్షణా చర్యలు తప్పవు : ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్

**అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవాలి**

**పెండింగ్లో ఉన్న కేసుల సత్వర పరిష్కారానికి కృషి చేయాలి**

**నెలవారీ నేర సమీక్ష సమావేశంలో**

**జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్**



భద్రాద్రి కొత్తగూడెం నవంబర్ 26 (వుదయం ప్రతినిధి)ఈ రోజు జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపీఎస్ గారు జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్ నందు గల కాన్ఫరెన్స్ హాలులో జిల్లా పోలీస్ అధికారులతో నెలవారీ నేర సమీక్షా సమావేశాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశంలో పాల్గొన్న పోలీస్ అధికారులతో ఎస్పీ గారు మాట్లాడుతూ ప్రతి కేసులో 'క్వాలిటీ ఆఫ్ ఇన్వెస్టిగేషన్' ద్వారా నేరస్తులకు శిక్ష పడే విధంగా చేసి బాధితులకు న్యాయం చేకూర్చాలని సూచించారు. కేసుల విచారణలో జాప్యం చేస్తే సహించేది లేదని హెచ్చరించారు. పోలీస్ అధికారులంతా బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు. నిర్లక్ష్యంగా వ్యవహరించిన అధికారులపై క్రమశిక్షణా చర్యలు తప్పవని అన్నారు. పెట్రోలింగ్,బ్లూ కోల్ట్స్ వాహనాలతో అధికారులు,సిబ్బంది ఎల్లప్పుడూ రోడ్లపై తిరుగుతూ ప్రజలకు అందుబాటులో ఉండాలని సూచించారు. నిషేధిత గంజాయి,పీడీఎస్ బియ్యం అక్రమరవాణా,మట్కా,జూదం లాంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రభుత్వ నిషేధిత గంజాయి మరియు ఇతర మత్తు పదార్థాలకు బానిసలై యువత తమ అమూల్యమైన భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారని అన్నారు. జిల్లా వ్యాప్తంగా హాట్ స్పాట్స్ ను గుర్తించి గంజాయిని రవాణా చేసే వ్యక్తులతో పాటు గంజాయిని సేవించే వారిపై కూడా కేసులు నమోదు చేసి కఠినచర్యలు తీసుకోవాలని సూచించారు. జిల్లాలోని ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలోని అన్ని ప్రదేశాలలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు. దొంగతనం కేసుల్లో ప్రస్తుతం పోలీసు శాఖ వినియోగిస్తున్న సాంకేతికతను ఉపయోగించి నేరస్తులను పట్టుకుని సొత్తును రికవరీ చేసి భాదితులకు త్వరతగతిన అందేలా చూడాలని తెలిపారు. సైబర్ నేరాల బారిన పడకుండా ప్రజలను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేస్తూ అవగాహనా కార్యక్రమాలను ఏర్పాటు చేయాలని కోరారు. జిల్లా వ్యాప్తంగా సైబర్ నేరాల్లో నగదును కోల్పోయి,భాధితులు వెంటనే స్పందించి ఫిర్యాదు చేసినప్పుడు సత్వరమే స్పందించాలని సూచించారు. ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో ఎక్కువగా రోడ్డు ప్రమాదాలు జరిగే ప్రదేశాలను గుర్తించి(బ్లాక్ స్పాట్స్),వాటి నివారణకై సంబంధిత అధికారులతో సమన్వయం పాటిస్తూ ప్రమాద నివారణ చర్యలు చేపట్టాలని సూచించారు. పెండింగ్లో ఉన్న కేసుల సత్వర పరిష్కారానికి న్యాయాధికారులతో సమన్వయం పాటిస్తూ బాధితులకు న్యాయం చేకూరేలా పనిచేయాలని తెలిపారు. ట్రాఫిక్ నియమాలను పాటించకుండా మద్యం సేవించి వాహనాలను నడుపుతూ,ర్యాష్ డ్రైవింగ్ చేస్తూ రోడ్డు ప్రమాదాలకు కారణమయ్యే వారిపై చట్టపరంగా కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. అనంతరం గత నెలలో వర్టికల్స్ వారీగా విధుల నిర్వహణలో ప్రతిభ కనబరిచిన అధికారులు మరియు సిబ్బందికి ఎస్పీ ప్రశంసా పత్రాలను అందజేశారు. ఈ సమావేశంలో కొత్తగూడెం డిఎస్పీ రెహమాన్,పాల్వంచ డిఎస్పీ సతీష్ కుమార్,ఇల్లందు డిఎస్పీ చంద్ర భాను,మణుగూరు డిఎస్పీ రవీందర్ రెడ్డి,డీసీఆర్బీ డిఎస్పీ మల్లయ్య స్వామి మరియు జిల్లాలోని సిఐలు,ఎస్సైలు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రజాపాలన విజయోత్సవంలో భాగంగా గ్రామాల్లో అభివృద్ధి పనులు





ముధోల్, నవంబర్26 (వుదయం ప్రతినిధి) కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు అయ్యి ఏడాది అవ్వడంతో ప్రజాపాలన విజయోత్సవాలు కార్యక్రమంలో భాగంగా ఉపాధి హామీ పథకం పనులు గ్రామాల్లో మంగళవారం ప్రారంభించడడం జరిగింది. ఇందులో భాగంగా ముధోల్ మండలంలోని తరోడ, మచ్కల్ గ్రామాల్లో ఎంపీడీఓ శివ కుమార్ అభివృద్ధి పనులు ప్రారంభించారు. మచ్కల్ గ్రామంలో క్యాటిల్ షెడ్, అదేవిధంగా తరోడలో సమీకృత వ్యవసాయంలో భాగంగా క్యాటిల్ షెడ్, అజోల్ల పిట్, కంపోస్ట్ పిట్, ఫిష్ పాండ్ తదితర పనులు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఏపీఎం గురు చరణ్, సీసీ పోశెట్టి, ఏపీఓ శిరీష, ఈజీఎస్, ఐకేపీ సిబ్బంది పాల్గొన్నారు.

